**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 26 డిసెంబర్, 2021**

**బట్టలు, చెప్పులపై జిఎస్టీ పెంపుదలను ఉపసంహరించుకోవాలి**

జనవరి 1 నుండి బట్టలు చెప్పులపై 5 శాతంగా ఉన్న జిఎస్టీని 12 శాతానికి పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

ప్రజలందరికీ బట్టలు, చెప్పులు నిత్య జీవితావసర సరుకు. దీనిపై ఆధారపడి కోట్లమంది జీవిస్తున్నారు. వ్యవసాయం తరువాత అతిపెద్ద పరిశ్రమ బట్టల పరిశ్రమ. మన రాష్ట్రంలో చేనేత, పవర్ లూమ్స్‌లలో వేలమంది చేతివృత్తిదార్లు, కార్మికులు జీవిస్తున్నారు. జిఎస్టీ పెంపుదల వల్ల వీరి ఉపాధి దెబ్బతింటున్నది. మన రాష్ట్రంలోనే సామాన్యులపై 2 వేల కోట్లు అదనపు భారం పడుతుంది. ఆర్థిక సంక్షోభం, కరోనా విలయంతో అల్లాడుతున్న ప్రజలకు ఇది మరోదెబ్బ. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న వస్త్ర పరిశ్రమ మరింత సంక్షోభంలో పడుతుంది. కాబట్టి తక్షణం పెంపుదలను ఉపసంహరించుకొని గతంలో మాదిరే 5 శాతం కొనసాగించాలని కోరుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వం వస్త్ర పరిశ్రమ, వ్యాపారం ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని పెంపుదలను ఉపసంహరించుకునే విధంగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి